NATIONAL FEDERATION OF TELECOM EMPLOYEES – BSNL
(Regd.No.4906)
(Recognised and Representative Union)
NFTE - BSNL Union office, BSNL Bhavan Compound, Chuttugunta, Vijayawada - 5240004.
Cell: 9441101999, e-mail: nfteap@gmail.com, website: nfteap.org

Ch.Chandra Sekhara Rao, M.A. (Litt)
Circle Secretary

సర్కులర్ నెం. 2/2018 తేదీ : 26-02-2018

# విజయ వంతమైన సంచార భవన్ మార్చ్ - ది.23-02-2018

దేశ నలుమూలలు నుండి దాదాపు పది వేలమంది కార్మికులు సంచార భవన్ మార్చ్ లో పాల్గొన్నారు. కార్మికులు అందరు కార్పొరేటు ఆఫీసు వద్ద గల ఈస్టర్న్ కోర్టునుండి గం. 11.00 ల కు ఊరేగింపుగా బయలు దేరారు. వేలకొలది కార్మికులు ఎరుపు రంగు బ్యానర్లు, ఎరుపు జండాలు, టోపీలు ధరించి పార్లమెంటు పురవీధుల మీదగా కదం కదం కలుపుకుంటూ ముందుకు సాగారు. అడుగడుగునా పోలీసు ఎస్కార్టు తో కార్మికులు 3rd PRC ఇవ్వాలి,ప్రభుత్వ తిరోగమన విధానాలు లాశించాలి అని slogans తో ఊగిపోయారు.పార్లమెంటు వీధి చివరిలో పోలీసులు ఊరేగింపును ఆపేసారు. ముందుగా ఏర్పాటు చేసిన భారీకేడ్లను తొలగించుటకు కార్మికులకు - పోలీసులకు మధ్య తోపులాట జరిగినది. జనరల్ శక్రటరీల సముదాయింపులతో కార్మికులు ఆగగా, అదే ప్రదేశములోగం.2.30 నిIIలవరకు వ్యానుపై నుండి ప్రధానకార్యదర్శిలందరు ప్రశంగించారు. అనంతరము పోలీసు ఎస్కార్టుతో జనరల్ శక్రటరీలు అందరు సంచారభవన్ కు వెళ్లగా మొదట డాట్ శక్రటరీ-యూనియన్స్ /అసోషియేషన్స్ తో సమావేశమునకు నిరాకరించి నప్పటికీ చివరకు అంగీకరించిన పిదప డాట్ శక్రటరీ మరియు యూనియన్స్/అసోసియేషన్స్ మధ్య సమావేశము జరిగినది. డాట్ శక్రటరీ పాజిటివ్ గా స్పందిచుట జరిగినది. అంతియే గాక డాట్ ది.21-02-2018న విడుదల చేసిన లెటర్ ను withdraw చేయుట జరిగినది. దీనితో మనము ఒక అడుగు ముందుకు వేసినట్లు అయినది.

## కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖా మాత్యులు గౌII శ్రీ మనోజ్ సిన్హా మరియు AUAB మధ్య సమావేశము - ది.24-2-2018

ది.24-2-2018న మధ్యాహ్నం గం.2.30లకు సంచారభవన్ లో కమ్యూనికేషన్స్ శాఖామాత్యులు గౌII శ్రీ మనోజ్ సిన్హా మరియు యూనియన్స్/అసోషియేషన్స్ మధ్య సమావేశము జరిగినది.ప్రభుత్వము తరుపున-డాట్ శక్రటరీ, డాట్-స్పెషల్ శక్రటరీ,జాయింట్ శక్రటరీ-డాట్ అడ్మిన్,OSD to Communication Minister,BSNLతరుపున సి.ఎం.డి,డైరెక్టర్(హెచ్.ఆర్) హాజరుకాగ ఆల్ యూనియన్స్ /అసోషియేషన్స్ తరుపున ప్రధాన కార్యదర్శిలందరు పాల్గొనుట జరిగినది. మీటింగ్ వివరములు -

**3.వ.వేతన సవరణ :-** ప్రస్తుత పరిస్థితులలో BSNLకు వేతనసవరణ జరిగే అవకాశము లేదు అనే విధానమునకు డాట్ కట్టుబడి ఉండగా, Ministerగారు మాత్రం వేతన సవరణకు DPE మరియు కేంద్ర క్యాబినెట్ అనుమతి తీసుకొనబడును అని తెలియజేచేసెను. దీనికి సంబంచించి డాట్ శక్రటరీ DPE అనుమతి పొంది క్యాబినెట్ నోటు తయారు చేసి communication minister కు పంపును. Minister ద్వారా క్యాబినెట్ ఆమోదం తీసుకొన బడును అని తెలియ జేసెను. ఇది గొప్ప విజయము. ఇప్పటి వరకు 3వ వేతన పై గల అడ్డం కి తొలగించు కొని ముందుకు వెళ్లి నట్లు అయినది . ఏది ఏమైనా కేంద్ర క్యాబినెట్ ఆమోదం పొందే వరకు మనం చాల జాగ్రత్త ఉండ వలయును.

(1) **ఫార్మేషన్ ఆఫ్ సబ్సిడరీ టవర్ కంపెనీ :-** సపరేటు టవర్ కంపెనీ ఏర్పాటు చేయుట ద్వార BSNL ఆధీనములో గల 66,000 టవర్స్ ను తీసివేసి కొనుటకు /లాగుకొనుటకు నిర్దేశించ బడిన చర్య అని యూనియన్స్/అసోషియేషన్స్ తెలియ జేసెను. ఒక IAS

ఆఫీసర్ ను CMD గ వేయుట ద్వార ఇది BSNL కు సబ్సిడరీ కంపెనీగ ఉంటుంది అనే భావనను ఉల్లంఘించినట్లు అయినది. CMDని వేయునపుడుBSNL మేనేజ్ మెంటు ఉద్దేశ్యము(openion) ను పరిగణలోనికి తీసుకోనలేదు. తద్వారా ఇదిBSNL కుసబ్సిడరీకంపెనీగ ఉండదు, అనే భావన ఏర్పడినది. Ministerగారు చెప్పినసమాధానము యూనియన్స్/అసోషియేషన్స్ నుసంతృప్తి పర్చలేదు.దీనిపై ఏ విధమైన వైఖరి అవలంబించ వలయమును అనేది ఆలోచించుకొనిముందుకు వేళ్ళవలయును అనేది యూనియన్స్/అసోషియేషన్స్ ఉద్దేశ్యము(openion).

(2) పెన్షన్ రివిజన్ :- రిటైర్ అయినా ఉద్యోగులకు పెన్షన్ రివిజన్ చేయవలసిన అవసరమును నొక్కి చెప్పుట జరిగినది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పెన్షనర్స్ తో సమానము గాBSNL లో రిటైర్ అయినా వారికీ పెన్షన్ రివిజన్ చేయవలయును అని తెలియ జేసెను. అంతియే గాకBSNL లో జరుగు 3.వ.వేతన సవరణకు లింకు పెట్టుట కుదరదు,అని చెప్పుట జరిగెను. దీనిపై అవసరమైన చర్య తీసుకొన బడును అని మినిస్టర్ గారు తెలియ జేసెను.

(3) పెన్షన్ Contribution లెక్కింపు :- ప్రభుత్వమునకు చెల్లించవలసిన పెన్షన్ Contribution మ్యాగ్జిమమ్ స్కెల్స్ పై తీసుకొనుచున్నారు. కానీ ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము ఎంప్లాయిస్ యొక్క ఒరిజినల్ స్కెల్స్ పై పెన్షన్ Contribution చెల్లించ వలయును అని గట్టిగా వాధించుట జరిగినది. ఈ విషయములో 2006 డి.ఓ.పి.టి.ఆర్డర్స్ అమలుచేయవలయును అని డిమాండ్ చేయుట జరిగినది. మినిస్టర్ గారుఈ విషయములో గవర్నమెంటు ఉత్తర్వులను అమలు చేయవలసినదిగా డాట్ శక్రటరీని ఆదేశించుట జరిగినది.

(4) BSNLకు 4జి స్పెక్ట్రమ్ Allotment:- BSNLకు 4జిస్పెక్ట్రమ్ లేకుండా Private ఆపరేటర్స్ తో సమానముగా పోటీని ఎదుర్కొనుట అసాధ్యం. కావున వెంటనేBSNL కు 4జి స్పెక్ట్రమ్ ను ఇవ్వవలసిన అవసరములు నొక్కి చెప్పుట జరిగెను. మినిస్టర్ గారు ఈ విషయములో పాజిటివ్ గా స్పందించుటయే గాక అవసరమైన చర్యలు తీసుకొన బడును అని తెలియ జేసెను.

(5) రిటైర్మెంట్ వయస్సు 60 నుండి 58 సంIIలకు తగ్గింపు :- BSNLను రివైవల్ చేసే భాగములో భాగం గా రిటైర్ మెంటు వయస్సు ను 60సంIIలు నుండి 58 సంIIలకు తగ్గింపు కు అంగీకరించుట కుదరదు అని గట్టిగ వాధించుట జరిగినది. మినిస్టర్ గారు స్పందించుచూ అలాంటి ప్రతిపాదన ఏదియునూ ప్రభుత్వము వద్ద లేదు అని తెలియ జేసెను.

(6) 2.వ.పి.ఆర్.సి.లో సెటిల్ కానీ మిగిలిన సమస్యలు :- ఈ విషయములు పరిశీలించి తగు చర్యలు తీసుకో వలసినదిగా డాట్ శక్రటరీని మినిస్టర్ గారు ఆదేశించుట జరిగినది. ఈ విషయముల పై మరల కలుద్దాము అని యూనియన్స్/అసోషియేషన్స్ కుమినిస్టర్ గారు తెలియ జేసెను. అంతియేగాక డాట్ శక్రటరీని కూడా కలవ వలయును అని తెలియ జేసెను. మినిస్టర్ గారితో సమావేశ అనంతరము FNTO ఆఫీసులో యూనియన్స్/అసోషియేషన్స్ కలుసు కొనుట జరిగినది. జనరల్ శక్రటరీలు అందరు మినిస్టర్ గారితో మీటింగు మరియు చర్చల పట్ల తమ సంతృప్తిని వ్యక్త పర్చెను. అందరు సమిష్టిగా చేసిన కృషి ఫలితముగా పరిష్కారము వచ్చుటకు మరియు సాధించుటకు కారణమైనది అనే ఉద్దేశ్యము (opinion ) అందరూ వ్యక్త పర్చేను.

ధన్యవాదములతో,

భవదీయుడు

(సిహెచ్.చంద్రశేఖర రావు)
సర్కిల్కార్య దర్శి